Andhra Jyothi - Dt. 15/11/2018

# పంజాగుట్టలో స్కైవే ప్రారంభం

- మెట్రో మాల్ నుంచి మెట్రో స్టేషన్‌కు..
- రూ. కోటి వ్యయంతో నిర్మాణం
- ప్రారంభించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ అర్వింద్‌కుమార్



పంజాగుట్టలో నిర్మించిన స్కైవేను ప్రారంభిస్తున్న ఎంఏయూడీ ప్రిన్సిపల్ సెక్రెటరీ అర్వింద్‌కుమార్, మెట్రో ఎం.డి. ఎన్వీఎస్ రెడ్డి తదితరులు

**హైదరాబాద్ సిటీ, నవంబర్ 14 (ఆంధ్రజ్యోతి):** మెట్రో కారిడార్‌లో సరికొత్త సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. పంజాగుట్టలో ఎల్ అండ్ టీ మెట్రో మాల్ నుంచి మెట్రో స్టేషన్‌లోకి నేరుగావెళ్లేలా స్కైవేను నిర్మించారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ (ఎంఏయూడీ) ప్రిన్సిపల్ సెక్రెటరీ అర్వింద్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో రైలు ఎం.డి. ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ మెట్రో కారిడార్‌లలో త్వరలో మరో హైదరాబాద్‌ను చూడబోతారన్నారు. ఇప్పటికే మెట్రో కారిడార్లు ఉన్న రోడ్డు మార్గంలో ఫుట్‌పాత్‌లను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నిర్మిస్తున్నామని తెలిపారు. సింగపూర్, దుబాయ్ మహానగరాల స్థాయిలో హైదరాబాద్ మహానగరాన్ని తీర్చిదిద్దాలన్న సంకల్పంతోనే మొదట 72 కి.మీ మేర ఉన్న మెట్రో కారిడార్లను అత్యంత సుందరంగా ఆధునీకరిస్తున్నామన్నారు. పాదచారులకు అనుకూలంగా ఈ మార్గాల్లో రోడ్లను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మెట్రో ప్రాజెక్టుతో పాటే అంతర్జాతీయస్థాయి ప్రమాణాలకు దీటుగా చేపడుతున్న నిర్మాణాలను చూసినవారందరూ ఎంతో ప్రశంసిస్తున్నారని ఎన్వీఎస్‌రెడ్డి తెలిపారు.

ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. రానున్నకాలంలో రోడ్డుస్థాయిలో ఒక హైదరాబాద్‌ను, స్కైవేలు నిర్మించిన తర్వాత మరోస్థాయిలో మహా నగరాన్ని చూడగలుగుతారన్నారు. ఎల్ అండ్ టీ మెట్రో సీఈఓ, ఎం.డి. కేవీబీ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు నగరంలో 4 మెట్రో మాల్స్‌ను నిర్మించామని, పంజాగుట్టలో నిర్మించినట్లుగా స్కైవేను మిగతా మాల్స్ వద్ద నిర్మిస్తామన్నారు. అదేవిధంగా ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను కల్పించేందుకు వీలుగా మెట్రో కారిడార్‌లలో ఉన్న ప్రైవేటు సంస్థలు, ఇతర భవనాలకు అనుసంధానంగా మరిన్ని స్కైవేలను నిర్మించి వారి జీవన ప్రమాణాలను పెంచేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎల్ అండ్ టీ మెట్రో సీఓఓ అనిల్ సైనీ, కియోలిస్ హైదరాబాద్ ప్రతినిధులు, మెట్రో అధికారులు పాల్గొన్నారు.

### కోటి రూపాయలతో స్కైవే నిర్మాణం...

పంజాగుట్ట మెట్రో స్టేషన్ నుంచి పక్కనే నిర్మించిన ఎల్ అండ్ టీ మెట్రో మాల్ లోపలికి వెళ్లేలా స్కైవేను కోటి రూపాయల వ్యయంతో అత్యంత ఆధునిక శైలిలో నిర్మించారు. 26 మీటర్ల పొడవు, 3 మీటర్ల వెడల్పుతో నిర్మించిన స్కైవేపై మెట్రో ప్రయాణికులు రాకపోకలు సాగించవచ్చు. ఇలాంటి స్కైవేలు మరిన్ని మెట్రో కారిడార్లలో నిర్మించాలన్న ప్రతిపాదన ఉంది. అవసరమైన ప్రైవేట్‌మాల్స్ భవనాలు ఉన్న ప్రాంతంలో స్కైవే కావాలని ముందుకు వస్తే అక్కడ నిర్మించి నగరవాసులకు మెరుగైన సౌకర్యాలను కల్పిస్తామని



పంజాగుట్ట మెట్రోమాల్‌లోని ఓ స్టాల్‌లో..